పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# అంబేద్కర్ మహా శిల్పంపై దాడి దారుణం

## దుండగులను అరెస్టు చేయాలని కొత్తపల్లి వెంకటరమణ డిమాండ్




**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 11 :**
విజయవాడలో చారిత్రాత్మకంగా నెలకొల్పిన అంబేద్కర్ మహాశిల్పంపై పలువురు దుండ గులు దాడి చేయటాన్ని నవయానం బహుజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. నగరం లోని బుల్లయ్య కాలేజీ దరి అంబేద్కర్ భవన్ లో ఈ మేరకు ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘటన జరిగి మూడు రోజులు అవుతున్నా దుండ గులను అరెస్టు చేయలేదంటే అనేక అనుమా నాలు తావిస్తున్నాయని మండిపడ్డారు. విజయ వాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ మహాశి ల్పం పక్కనే పోలీస్ కమిషనర్ ఆఫీస్, దగ్గర లోనే గవర్నర్ బంగ్లా,కలెక్టర్ కార్యాలయం ఉన్నప్పటికీ అంబేద్కర్ మహా శిల్పానికి రక్షణ కల్పించలేని దారుణమైన స్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఉద్దేశపూర్వకంగానే పథకం ప్రకారం దుండగులు లోపల ప్రవేశించి కరెంటు ను కూడా తొలగించి ఈ దుచ్చర్యకు పాల్పడ్డా రని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పేరు కలిగిన శిలా ఫలకం ధ్వంసం చేయటం గానే ఈ చర్యను చూడలేమని రాజ్యాంగ నిర్మాతపై ఇదొక దాడిగా భావించా లన్నారు. ఈ మహా శిల్పాన్ని ఆనాటి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించి నేపథ్యం లో ఆయన పేరును అక్కడ పేర్కొన్నారని అంత మాత్రాన ఇలాంటి చర్య తగదన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ పెద్దలు ఈ చర్యను ఖండించకపోవడం దారుణమని తెలిపారు. అంబేద్కర్ మహా శిల్పం తోపాటు, లైబ్రరీ, పార్కు సదుపాయాలు అక్కడ ఉన్నాయని ఇదొక చారిత్రక ప్రదేశంగా విజ్ఞాన కేంద్రంగా మారిందని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతకు రాష్ట్ర ఇచ్చే అరుదైన గౌరవంగా ఈ మహా శిల్పం నిలుస్తోందని పేర్కొన్నారు. అలాంటి సంస్కృతిని ధ్వంసం చేయటం ఎవరికి తగదన్నారు. సామాజిక న్యాయ, సమానత్వ భావన ఈ మహా శిల్పం ద్వారా ప్రజలు కలుగు తుందని దాని ద్వారా ప్రజాస్వామ్య ఆకాంక్ష బలపడడానికి అవకాశం ఉందన్నారు. ఇదొక పర్యాటక ప్రదేశంగా అభి వృద్ధి ఆవుతుంద న్నారు. దళిత మహిళ హోమ్ మినిస్టర్ ఉన్న ఈ రాష్ట్రంలోఇలాంటి ఘటనలు జరగటం అభ్యంతరకరమని, దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎన్ ధర్మారావు, జాయింట్ సెక్రటరీ ఎస్. ఏ. రావు,భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షుడు వై. నూకరాజు,ఆర్. ఎస్. నారాయణ, ఎస్. నూకరాజు,ఎం. అప్పారావు, పెయ్యల సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో "గిరిజన మహిళ"

## వైద్య చికిత్స కై దాతల సాయం కోసం ఎదురుచూపు...



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 11**
అంతవరకు ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఓ మహిళ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై కాళ్లు చేతులు పనిచేయక, మాట రాక ప్రాణాపాయ స్థితిలో మంచం పట్టిన అరుదైన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆడాకుల పంచాయితీ కృష్టారం గ్రామానికి చెందిన గిరిజన మహిళ రేగం దేవి ( 26) ఇంతవరకు ఆరోగ్యంగానే ఉన్నప్పటికీ ఈ నెల 8 న అకస్మాత్తుగా అనారోగ్యానికి గురవడంతో కాళ్లు చేతులు పనిచేయలేదు. అంతేకాక నోటి వెంట మాట కూడా రాని అపస్మరస్థితిలోనికి వెళ్ళిపోయింది. దీనితో కుటుంబీకులు వైద్యులను సంప్రదించగా నరాల సంబంధిత వ్యాధి ముదరడంతో ఈ పరిణామం సంభవించిందని, త్వరితగతిన వైద్య చికిత్స చేసేందుకు రూ ఆరు లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో కుటుంబీకులు అంత ఆర్థిక స్తోమత లేక ప్రస్తుతం కేజీహెచ్ లో చేర్చారు. ప్రస్తుతం వివాహిత రేగం దేవి ప్రాణాపాయ స్థితిలో ఉంది. కాగా మెరుగైన వైద్య చికిత్స చేయించేందుకుగాను దాతలు ముందుకు వచ్చి తోచిన సాయం చేసి ఆదుకోవాలని. 8331082986 సెల్ నెంబర్ ను సంప్రదించాలని బాధిత కుటుంబీకులు ప్రాధేయపడుతున్నారు.

# ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు శుభవార్త

**(స్టాప్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు )పాడేరు /గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 11**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు శుభవార్త. మూడు నెలల వేతన బకాయిల చెల్లింపులకు కేంద్రం లైన్ క్లియర్ చేసింది. కేంద్రం వేతన బకాయిల కింద రూ. 2,300 కోట్లకుపైగా నిధులు విడుదల చేసినట్లుగా తెలిసింది. ఈ ఏడాది మే నెల నుంచి కూలీలకు వేతనాలు కేంద్రం చెల్లించలేదు. మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందిపడుతు న్నారు. కూటమి ప్రభుత్వం వేతనాల బకాయిల విషయాన్ని ఇటీవల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. కూలీల బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేయగా.. నిధులు విడుదల చేస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కూలీలకు ఒకటి,రెండు రోజుల్లో డబ్బుల్ని అకౌంట్లలో జమ చేయనున్నారు. కేంద్రం గ్రామాల్లో వలసలు నిరోధించడానికి, పనులు లేని సమయంలో కూలీలకు పనులు చూపడానికి ఈ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ ఉపాధి హామీ పథకం పనులు చేసిన 21 రోజుల్లోగా వేతనం చెల్లించాలనే నిబంధన ఉంది. అయితే కొన్ని సందర్భాల్లో ఈ వేతనాల చెల్లింపు ఆలస్యం అవుతోంది. ఉపాధి హామీ కూలీలు ఏప్రిల్, మే, జూన్ నెలల్లో పలు పనులు చేపట్టారు. పంట కాలువల్లో పూడిక తీతలు, నీటి కుంటల తవ్వకం,చెరువులో గట్లు, భూమి చదును, హార్టికల్చర్ ద్వారా మొక్కల పెంపకానికి గొప్పులు,కంచెలు వంటి పనులు చేశారు. అయతే ఎన్నికల కోడ్ రావడంతో వేతనాల చెల్లింపు ఆగిపోయింది. కూలీల సొమ్ము క్రమం తప్పకుండా బ్యాంకు, పోస్టాఫీసు ఖాతాల్లో జమ చేసేవారు. సార్వత్రిక ఎన్నికల కారణంగా బడ్జెట్ కేటాయించకపోవడంతో ఆగిపోయాయి. ఎన్నికల కోడ్ కారణంగా బిల్లులను నిలుపుదల చేశారు. ఏప్రిల్ నెల నుంచి చేసిన పనులకు డబ్బులు జమ కాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వేతన బకాయిలు విడుదలయ్యే చర్యలు తీసుకోవాలని కూలీలు రిక్వెస్ట్ చేశారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రిక్వెస్ట్ చేయడంతో బకాయిలు విడుదల చేసింది కేంద్రం. దీంతో ఉపాధి హామీ పథకం కూలీల ఖాతాలో డబ్బులు జమ కానున్నాయి.



# వై.సీ.పీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

## కులదూషణపై గవర్నర్, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాం

## విశాఖ యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం




**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 11**
పరాయి మహిళతో అక్రమ సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా కట్టుకున్న భార్యను, కన్నబిడ్డలను హింసిస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, అతని తల్లి, కుటుంబసభ్యులపై చట్టపరంగా కఠినచర్యలు చేపట్టి అరెస్ట్ చేయాలని విశాఖ యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. మీడియా ముఖంగా శ్రీనివాస్ తల్లి చేసిన కులదూషణను తీవ్రంగా ఖండిం చారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భార్యాపిల్లలు ఉండగా వేరే మహిళతో ఉంటున్న దువ్వాడ శ్రీనివాస్ ను అతని తల్లి, కుటుంబసభ్యులు మందలించ కుండా, తమకు న్యాయం చేయాలని అడిగిన దువ్వాడశ్రీనివాస్ భార్య వాణి, అతని కుమార్తె డాక్టర్ హైందవిని పరుష పదజాలంతో దూషించడమే కాకుండా, శెట్టిబలిజ యాత గౌడ సంఘీయులను జాతి తక్కువ, కులం తక్కువ అందంగా ఉండరు అంటూమీడియాలో దువ్వాడ శ్రీనివాస్ తల్లి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీటెక్ చదివి చెన్నైలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ, రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడి మంచి పొజిషన్లో ఉన్న దువ్వాడ శ్రీనివాస్ అల్లుడు డాక్టర్ హైందవి భర్త మోహన్కుమార్ను కులం పేరుతో దూషించిన దువ్వాడ శ్రీనివాస్ తల్లి వ్యాఖ్యలనువిశాఖ యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గీత కులాలను కించపరిచిన దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని, వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే గీత కులాల తరపున ఉద్య మాన్ని ఉధృతం చేయడంతోపాటు ముఖ్య మంత్రి, గవర్నర్లకు ఫిర్యాదు చేస్తామన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పాలి. మహిళలపై వేధింపులు, కులదూషణపై జాతీయ మహిళా సంఘం, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాలు స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు, సంచార సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ గౌడ్ యాత, ఉత్తరాంధ్ర యాత శెట్టిబలిజ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఒడిసెల సూరిబాబు, గెద్దాడ రమేష్, పోలవరపు శ్రీనివాసు, దొడ్డి రాజు, వడిసల సంపత్, సంపంగి ఈశ్వరరావు, కొల్లి ఈశ్వరరావు, నెల్లి రాజు, పిల్లి రమణ, పంపాన కన్నబాబు తదితర గీత సంఘీయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టని ప్రజా వేదిక

## జోన్ 3 జెసీ ఆదేశాలకు స్పందించని అధికారులు సమన్వయ లోపమా !

## అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

## ప్రజా సమస్యల ప్రజా వేదిక అర్జీలకు మంగళం- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్









**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 10**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"ప్రజా సమస్యల ప్రజావేదిక"కొందరి అధికారులు తీరు విమర్శలకు దారితీస్తున్నాయి. వివరాల్లోకి వెళితే జూన్ 29వ తారీఖున జీవీఎంసీ జోన్ 3 పరిధిలో మద్దిలపాలెం 135 వ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ తీరుపై "నిర్మాణం,ప్లానింగ్ అంతా సాయి లీలలే"పెన్ పవర్ దినపత్రికలో వార్త వెలువడింది. తేదీ 8 .7 .2024 న జోన్ 3 జోనల్ కమిషనర్ కు వార్త కథనంపై వివరణ కోరుతూ ప్రజా సమస్యల ప్రజా వేదిక లొ అర్జీ ఇవ్వడం జరిగింది. 20 రోజులు గడిచిన తర్వాత ఆ వార్తపై అధికారులను పెన్ పవర్ వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నెలలు గడుస్తున్న సమస్యపై ఇంతవరకు అధికారులు స్పందించ లేదు. వార్తాపత్రికలో వచ్చిన వార్త కు ఇంతవరకు స్పందించకపోవడం పై అధికారుల ఆదేశాలను దిగువ సిబ్బంది పట్టించుకోకపోవడం అధికారులు సిబ్బంది సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు ప్రజలు ప్రజా సమస్యల ప్రజా వేదిక ముందుకు తీసుకువచ్చిన సమస్యలకు పరిష్కారం చూపాలని. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజా సమస్యల ప్రజా వేదిక నిరుపయోగం కాకూడదని అధికారులు సహ సిబ్బంది సమిష్టిగా పని చేసినట్లయితే ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉంటాయని,ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పై వార్త స్పందించి నిర్మాణలపై తగు చర్యలు చేపట్టాలని పెన్ పవర్ కోరుతుంది.

# గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి






**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 11**

విశాఖ నగరంలో గల గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఆదివారం గోపాల పట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీ.పీ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదుదారులతో అధికారులు మరియు సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరును స్వయముగా పరిశీలించారు, వారి సమస్యలను తెలుసుకొని, పోలీస్ స్టేషన్ నుండి వాటిని పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు, అనంతరం స్టేషన్ బయటా , లోపలా నిశితంగా పరిశీలించిన సిపి గారు స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాల ను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలిం చిన సి.పి స్టేషన్ నందు సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు, స్టేషన్ తో పాటుగా మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు సిబ్బందితో మాట్లాడు తూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుప మని అడిగారు , సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అదేవిధముగా సిబ్బందికి కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు గోపాల పట్నం స్టేషన్ పరిధిలో గల శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయా లనీ, సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకో వాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలిం చాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియో గానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతా యనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాద ని ఈ సందర్భముగా తెలియజేశారు.

## భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేద్దాం

### హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొందాం

### జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్



**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 11**

ప్రతి ఇంటిపై ప్రతి పౌరుడు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయాలని, భారత స్వాతంత్ర్య సంబరాలకు స్ఫూర్తిని కలిగించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ విశాఖ నగర ప్రజలకు పిలుపుని చ్చారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో భారత త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి విశాఖ నగర ప్రజలకు స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, 2024 ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతదేశ మంతా ఆగస్టు 9 వ తేదీ నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తుందని, విశాఖ నగర ప్రజలందరూ, జీ.వీ.ఎం.సీ యంత్రాంగం అంతా ప్రతి ఇంటిపైన భారత త్రివర్ణ పతాకం ఎగురవేస్తూ సెల్ఫీ ఫోటో తీసుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని హర్ ఘర్ తిరంగా. కం/ వెబ్సైట్లో నమోదు చేసి అప్లోడ్ చేయాలని, భారత స్వాతంత్ర్య సంబరా లకు స్వాగతం పలుకుతూ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలలో ప్రతి పౌరుడు పాల్గొంటూ స్ఫూర్తి ని కలిగించాలని ఆదివారం కమిషనర్ తన క్యాంపు కార్యాలయంలో భారత త్రివర్ణ పతా కాన్ని చేతబట్టి స్ఫూర్తిని కలిగిస్తూ , విశాఖ నగర ప్రజలందరికీ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## లంబసింగికి పర్యాటకుల తాకిడి



**చింతపల్లి ఆగస్టు 11: పెన్ పవర్**

ఆంధ్ర కాశ్మీర్ లంబసింగికి పర్యాటకులు తాకిడి పెరిగింది. రెండు రోజుల సెలవులు కలిసి రావడంతో ఆదివారం భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. చెరువుల వేనం వ్యూ పాయింట్, లంబసింగి లో పర్యాటకుల సందడి మొదలైంది. చెరువుల వేనం వ్యూ పాయింట్ వద్ద మంచు అందాలను తిలకిస్తూ ఫోటోలు తీసుకునేందుకు పోటీపడ్డారు. దీంతో లంబసింగి,చెరువుల వేనం ప్రాంతాలువద్ద సందడి చేస్తున్న పర్యాటకులు. ప్రాంతాలు సాయంత్రం వరకు పర్యాటకులతో రద్దీగా కనిపించింది.

## దాడి వీరభద్రరావుతో బి.వి.రామ్ భేటీ



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 11**

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాజీ మంత్రి టి.డి.పి సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు ను ఆయన నివాసం వద్ద ఆదివా రం భేటీ అయ్యారు. బొత్స సత్యనారాయణకు ప్రత్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి అభ్యర్థిని ఎవరినీ నిలబెట్టకపోతే తాను ఎమ్మెల్సీ ఎన్ని కల బరిలో ఉంటానని తనకు మద్దతు ఇవ్వా ల్సిందిగా బి.వి.రామ్ కోరారు. ఈ విషయాన్ని తాము అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని దాడి వీరభద్రరావు రామ్ కు తెలిపారు.

## వనుగుమ్మ పంచాయితీలో డస్ట్ బిన్‌లు పంపిణి

**-పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి**

**-వనుగుమ్మ పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కి.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 11**

మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వనుగుమ్మ పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం వనుగుమ్మ పంచాయతీ పరిధిలోగల పనస, దాబుగూడ, సంగడ, మల్లిపుట్టు గ్రామాలలో డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందించిన డస్ట్ బిన్లను ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం తప్పనిసరి అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల ఉత్పత్తి ఉండదని, దోమలను నివారిస్తే మలేరియా, డెంగ్యూ వంటి రోగాలు దరిచేరవన్నారు. గ్రామంలోని పరిసరాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు వేయకుండా ప్రభుత్వం అందించే డస్ట్ బిన్ లోని వేసి, గ్రామ పొలిమేరలో చెత్తను ఒక దగ్గర నిలువచేసి ఎరువులుగా ఉపయోగించుకోవచ్చు అన్నారు. పంచాయతీ పరిధిలో 12 గ్రామాలకు గాను నాలుగు గ్రామాలలో ఆదివారం పంపిణీ చేశామని, మిగిలిన గ్రామాలకు సోమ, మంగళవారాల్లో డస్ట్ బిన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలో గల వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల డబ్బులు జమ అయ్యేది ఎప్పుడు..

## నెలలు గడుస్తున్న ఖాతాలో జమ కాని కూలీ డబ్బులు





**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు 11:**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన ఉపాధి కూలీలకు ప్రభుత్వం ఇప్పటికింకా వారి ఖాతాలో నిధులు జమ చేయకపోవడంతో ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉపాధి హామీ పథకం పనులు చేసిన కూలీలకు వెంట వెంటనే డబ్బులు జమ కావటం జరిగింది. అనంతరం ఎన్నికల ఫలితాలు రావడం, నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసిన కూలీలకు నేటి వరకు ఒక్క పైసా కూడా జమ కాలేదు.గత నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపాధి హామీ పథకం పనుల కూలీలకు 1500 కోట్లు మంజూరు అయినట్లు ప్రకటనలు వెలువడ్డాయి.కానీ ఉపాధి కూలీల ఖాతాలో నిధులు జమ కాలేదు. సుమారు మూడు నెలలు గడుస్తున్న ఉపాధి హామీ పథకం కూలీ డబ్బులు రాకపోవటంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అసలే వ్యవసాయ సీజన్. ఇటువంటి సమయంలో డబ్బులు జమ అయితే వ్యవసాయ పెట్టుబడులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఉపాధి హామీ డబ్బులు జమ కాకపోవటంతో వడ్డీలకు డబ్బులు తెచ్చి వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గత నెల రైతులకు ఇచ్చిన పీఎం కిసాన్ 2000 రూపాయలు తప్ప.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గిరిజన రైతులకు ఇప్పటివరకు రూపాయి డబ్బులు జమ కాలేదని పలువురు గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడులకు ఉపయోగకరంగా ఉండేదని ఆ పథకాన్ని రద్దు చేయటంతో కనీసం ఉపాధి హామీ డబ్బులు అయినా ఖాతాలో జమ అయితే పెట్టుబడులకు ఉపయోగపడుతుందని ఆశపడ్డామని పలువురు రైతులు వాపోతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల పూడికతీత, భూమి చదును, కందకాలు తవటం, హార్టికల్చర్ ద్వారా ఇచ్చిన మొక్కలకు కంచెలు గొప్పులు వంటి పనులు చేయటం జరిగింది. పనులైతే చేశారు కానీ. కూలీల ఖాతాలో ప్రభుత్వం నిధులు జమ చేయడం మరిచింది. ఇప్పటికైనా ఉపాధి హామీ కూలీల ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇరగాయి ఉపాధ్యాయుడు పై తూతూ మంత్రంగా విచారణ

### విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై చర్యలకూ శూన్యం

### చేతులెత్తేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు



**అరకులో పెన్ పవర్ 11**

అరకులోయ మండలం ఇరగాయ పంచాయితీ కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విధులకు గైర్హాజరు పై తూతూ మంత్రంగా విచారణ చేపట్టిన మండల విద్యాశాఖ అధికారులు, నిత్యం విధుల డుమ్మ కొడుకు నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయుడు పై చర్యలు లేదాని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు, ఫిర్యాదు చేసినప్పుడల్లా విచారణకు వచ్చి తూతూ మంత్రంగా విచారణ చేపట్టి నివేదికను ఉన్నత అధికారులు అందిస్తున్నామంటూ చేతులు దులుపుకుంటున్న మండల విద్యాశాఖ అధికారులు, ఇరగాయ ఉపాధ్యాయుడికి శాఖపరమైన చర్యలు చేపట్టాలని స్థానిక గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు, మరోచోట డిప్యూటేషన్ వేస్తున్నామంటూ, ఉపాధ్యాయుడు పై వేటు వేయకుండా బదిలీల పేరు చెప్పి కాలయాపన చేస్తున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఇరగాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పై తక్షణమే శాఖ పరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు, విచారణ పేరుతో ప్రతిసారి పాఠశాలకు సందర్శించి నిర్లక్ష్యం వాయిస్తున్న మండల విద్యాశాఖ అధికారులపై కూడా తక్షణ చర్యలు చేపట్టాలని, అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టి సాధించాలని, పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు, లేనియెడల రాష్ట్ర విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర ముఖ్య మంత్రికి కూడా ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.



# ప్రముఖ ఆసుపత్రి నందు అగ్నిప్రమాదం

### సహాయక చర్యలను పర్యవేక్షించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి





**విశాఖ సిటీ, పెన్ పవర్ ఆగస్టు 11 :**
నగరంలో గల ప్రముఖ ఆసుపత్రి నందు అగ్నిప్రమాదం సంభవించగా,తక్షణం ఆసుప త్రికి చేరుకుని మంటలను ఫైర్ సిబ్బంది పూర్తిగా అదుపు చేసేంతవరకూ సహాయక చర్యలను పర్యవేక్షించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.విశాఖ ప్రముఖ ఆసుపత్రిలో ఐదో అంతస్తు అడ్మిన్ బ్లాక్ లో అగ్ని ప్రమాదం సంభవించనట్లు అందిన సమాచారం మేరకు, సి.పి తక్షణం ఘటనా ప్రాంతానికి చేరుకొని,ఫైర్ సిబ్బంది పూర్తిగా అదుపు చేసేంతవరకూ, అగ్నిప్రమాదం నందు రోగులు ఇతర సిబ్బంది అందరినీ సురక్షిత ప్రదేశానికి తరలించే వరకూ పూర్తి సహాయక చర్యలను పర్యవేక్షించడం జరిగినది. అనంతరం సి.పి మాట్లాడుతూ ఆసుపత్రిలో తరచూ అగ్ని ప్రమాదాలు జరగడం బాధాకరం , ప్రమాదం జరిగిన వెంటనే రోగులను ఏమీ కాకుండా, సురక్షితముగా ఉండేందుకు వేరే వార్డులకు షిఫ్ట్ చేయడం జరిగినది, ఆస్పత్రు లకు వచ్చే రోగుల భద్రత యాజమాన్యాలపై ఉంది, ఆసుపత్రులు అన్నీ క్రమం తప్పకుండా సేఫ్టీ ఆడిట్ చేసుకోవాలనీ తెలిపారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి

### బహుజన్ సమాజ్ పార్టీ పాడేరు నియోజకవర్గ కన్వీనర్ అప్పారావు

**చింతపల్లి ఆగష్టు 11 పెన్ పవర్**
మన్య ప్రాంతంలో మలేరియాను మించి ప్రాణాంతకంగా తయారైన సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలసిన అవసరం వైద్య శాఖ పై ఎంతైనా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ పాడేరు నియోజకవర్గ కన్వీనర్ సుర్ల అప్పారావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు కావస్తున్నప్పటికీ మన్య ప్రాంతంలో వైద్యం అందని ద్రాక్షగా ఉందన్నారు. మలేరియా తో పాటు అనేక దోమకారక వ్యాధులతో సతమతం అవుతున్న గిరిజన బిడ్డలకు సికిల్ సెల్ ఎనిమియా అనే మహమ్మారి మరో ప్రాణాంతక వ్యాధిగా పరిణమించిందన్నారు. ఇప్పటికే ఈ వ్యాధితో మన్య ప్రాంతంలో ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ వ్యాధి సోకిన వారు ఎదుగుదల లేకపోవడమే గాక, చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ మధ్యకాలంలోనే మండలంలోని కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామానికి చెందిన గోపీనాయక కోటేశ్వరరావు (హేమ ఆర్ట్స్) కుమార్తె హేమ సికిల్ సెల్ ఎనిమియా తో మృత్యువాత పడిన విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. ప్రకృతి సహజ సిద్ధ వనరులు, రక్షిత త్రాగునీరు, ఆహ్లాదకరమైన వాతావరణం అన్నీ ఉన్న మన్య ప్రాంతంలోనే ఇటువంటి రుగ్మతలు ప్రబలడం దురదృష్టకరమన్నారు. ఒకవైపు మాతా శిశు మరణాలు, మరోవైపు సికిల్ సెల్ మరణాలతో మన్య ప్రాంతంలో మరణాల సంఖ్య పెరుగుతుందని, ఇటువంటి మరణాలను నియంత్రించేందుకు మన్య ప్రాంతంలో నిపుణులైన వైద్యులను నియమించవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్రాలలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ప్రతిభకు ప్రోత్సాహం అభినందనీయం

# తెలుగు రాష్ట్రాల్లో 39 మందికి పురస్కారాలు





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 11 :**
తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు రంగాలకు సంబంధించి 39 మంది. ప్రతిభావంతులను గుర్తించి వారికి పురస్కారాలు అందజేయడం అభినందనీయమని. గ్రేటర్ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఇక్కడ పౌర గ్రంథాలయంలో ప్రతిభ క్రీడా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో. పలువు రికి అతిథులు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ అవార్డు స్వీకరించిన ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో మరింతగా సేవలు అందించాలని ఆకాంక్షించా రు. గౌరవ అతిథిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ. పురస్కారాలు అనేవి బాధ్యతను మరింతగా పెంచుతాయ న్నారు. విభిన్న రంగాల్లో ప్రతిభ ను ప్రదర్శించడం ఎన్నో సేవా కార్యక్రమాలు అందించడం ప్రశంసనీయ మన్నారు. తమ చేతుల మీదుగా పురస్కారాలు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గత రెండు దశాబ్దాలకుపైగా క్రమమం తప్పకుండా పురస్కారాలు అందిస్తున్న నిర్వా హకుడు అడవిరాజును అతిదులు ప్రశంసించా రు. లక్ష్మీ స్వరూప వ్యాఖ్యానం చేసిన సభలలో చెన్నా తిరుమలరావు, సన్ మూర్తి, భాస్కభట్ల సత్య ప్రసాద్ శర్మ, నాంచారయ్య, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీరాభిమన్యు సినిమాకు 60 ఏళ్ళు

### అభిమానులు హర్ష ద్వానాలు నడుమ ప్రత్యేక పుస్తకం ఆవిష్కరణజ

### విశాఖలో రికార్డు లు సాధించిన సినిమాలు షీల్డ్‌లు ప్రదర్శన

### -నేటి తరాల హీరోలకు శోభన్ బాబు ఆదర్శం




**విశాఖ సిటి, పెన్ పవర్. ఆగస్ట్ 11**
తెలుగు సినిమా రంగము లో సోగ్గాడిగా గుర్తింపు తెచ్చుకున్న శోభన్‌బాబుకు అన్ని వర్గాల్లో వీరాభిమానులు ఉన్నారని సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యుడు, విశాఖ అంతర్జాతీయ విమా నాశ్రయం సలహా మండలి సభ్యుడు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం సాయంత్రం డాబాగా ర్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖపట్నం సిటీ వైడ్ శోభన్ బాబు ఫాన్స్ ఆధ్వర్యంలో శోభన్‌బాబు తొలిసారి టైటిల్ రోల్ లో హీరోగా నటించిన తొలిచిత్రం వీరాభిమన్యు 60 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కీర్తిశిఖరం పేరిట ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ జాగర పు త్రిమూర్తులు రచించిన పుస్తక ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథులుగా జీ.వీ.ఎం.సీ కార్పొరేటర్ బిపిన్ జైన్ తో కలిసి ముఖ్య అతిథిగా గంట్ల శ్రీనుబాబు లు హాజరయ్యారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి శోభన్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.హైదరాబాద్ నుంచి వచ్చిన శోభన్‌బాబు వీరాభిమాని చల్లగాలి వెంకట రాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రార్ధనాగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.హైదరాబాద్,తణుకు, నెల్లూరు, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు,స్థానిక అభిమానుల కేరింతల మధ్య పుస్తకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విశాఖలో వివిధ థియేటర్ లలో శోభన్‌బాబు నటించిన పలు శత దినోత్సవ చిత్రాల షీల్డులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో భాగంలో పలువురు శోభన్‌బాబు అభిమానులను ముఖ్య అతిథుల చేతులమీదుగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.అనంతరం ముఖ్యఅతిథి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ తర్వాత రాముని పాత్రలో తెలుగింటి ప్రేక్షకులకు గుర్తుండిపోయే పోయే ముఖం శోభన్‌బాబుదే అన్నారు.అన్ని జానర్లలో నటిం చి ఎవర్‌గ్రీన్ అందగాడిగా గుర్తింపు పొందిన ఏకైక నటుడు శోభన్‌బాబు అన్నారు. శోభన్ బాబు దివంగతులై పదహారేళ్లైనా అభిమానుల గుండెల్లో ఆయన స్థానం చెక్కుచెదరలేదన్నారు. గత పదహారేళ్లుగా శోభన్‌బాబు కు జయం తి,వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విశాఖపట్నం సిటీ వైడ్ శోభన్‌బాబు ఫాన్స్ సభ్యులను ఈ సందర్భంగా శ్రీనుబాబు అభినం దించారు.సిటీ వైడ్ శోభన్‌బాబు ఫాన్స్ కు అన్నివిధాలా సహాయ సహకారాలు అందచే స్తానని శ్రీనుబాబు హామీ ఇచ్చారు.అనంతరం కార్యక్రమ నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు. సందడిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందవరపు సోములు,మామిడాల భిక్షపతి, జనసేన నాయకుడు మొకర గోపి,కే కనకరాజు, కే శోభన్ బాబు,జివీ రమణ,జి నాగరాజు, కుమార్,బొట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఉచిత శిక్షణ కై దరఖాస్తులు ఆహ్వానం...!

### కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య వెల్లడి




**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 11**
రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కై సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో గిరిజన యువతి యువకులకు పాడేరు ఐటిడిఏ ద్వారా డీఎస్సీ కై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ ప్రకటించినట్టు కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య తెలిపారు. ఈ మేరకు డిగ్రీ బిఈడి/ఇంటర్ మరియు డి ఈ డి, టెట్ ఉత్తీర్ణత పొందిన అర్హులైన గిరిజన యువతి యువకుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు ఎంపీడీవో వివరించారు. విశాఖపట్నం టిసిఆర్ అండ్ టీం లో ఈ ఉచిత శిక్షణ అందించనున్నట్టు, ఈ నెల 12 నుండి 17 వరకు కార్యాలయ పని దినములలో ఐటీడీఏ కార్యాలయ ప్రత్యేక కౌంటర్లు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్టు తెలిపారు. అభ్యర్థుల మార్కులను బట్టి మెరిట్ లిస్టు ఫైనల్ చేసి ఈ నెల 20న ఐటీడీఏ కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ఎంపిక కాబడిన సుమారు 300 మంది గిరిజన యువతి, యువకులకు 75 నుండి 90 రోజులపాటు ఉచిత భోజన, వసతి సౌకర్యంతో అనుభవద్యులైన శిక్షకులతో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు తెలిపారు. కావున అర్హులైన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని మరిన్ని వివరాలకు 08935250833 ఫోన్ నంబర్ను సంప్రదించాలని ఎంపీడీవో తెలిపారు.

# పెట్రోల్ డీజిల్ నిల్వలు లేక మూసి వేసిన జిసిసి బంక్

### పేరుకుపోయిన బకాయిలు నిలిచిన ఇంధనం సరఫరా

### యూకో బ్యాంకు ఎకౌంటు ఫ్రీజ్ అవడంతో నిలిచిన లావాదేవీలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు11**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ నిర్వహిస్తున్న హెచ్.పి.సి.ఎల్ పెట్రోల్ బంక్ లో డీజిల్,పెట్రోల్ నిల్వలు లేకపోవడంతో ఈ ప్రాంతానికి చెందిన పెట్రోల్ డీజిల్ వాహన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ ద్వారా హెచ్పిసిఎల్ కంపెనీ సహకారంతో పెట్రోల్ బంక్ నిర్వహణ జరుగుతుంది. అయితే విశాఖపట్నంలోని హెచ్పిసిఎల్ కంపెనీకి సుమారు 25 లక్షల రూపాయల నిధులు బకాయి పడడంతో హెచ్పీసీఎల్ కంపెనీ పెట్రోల్,డీజిల్ సరఫరాను గూడెం కొత్తవీధి బంకుకు నిలిపివేసింది.దీంతో పలువురు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఇలా బంకు లో పెట్రోల్ డీజిల్ నిల్వలో లేకపోవడం పట్ల వాహన వినియోగదారులు బంకు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. బంకు ప్రతి రోజు నిధుల లావాదేవీలు స్థానిక యూకో బ్యాంకు నుండి హెచ్ పి సి ఎల్ కంపెనీ నిర్వహించడం జరుగుతుంది అయితే అనుకోకుండా కొన్ని అనివార్య కారణాల వలన యూకో బ్యాంకులో ఉన్న గిరిజన సహకార సంస్థ ఖాతా ఫ్రీజ్ కావడంతో నిధులు సకాలంలో హెచ్పీసీఎల్ కంపెనీకి చేరలేదని అందువల్లే ఈ ఇబ్బంది కలిగిందని జిసిసి బంకు నిర్వాహకుడు శ్రీనివాస్ తెలిపారు.కాగా ఇటు సీలేరు ప్రాంతం నుండి వచ్చే వాహనాలు అధికంగా ఈ పెట్రోల్ బంకులోనే తమ డీజిల్ పెట్రోల్ వేయించుకోవడం గత కొంతకాలంగా అలవాటు కావడంతో వాహనదారులు బంక్ కు వస్తే పెట్రోల్ డీజిల్ లేదంటూ చెప్పడంతో తీవ్ర అయోమయంలో పడ్డారు. గూడెం నుంచి మళ్లీ చింతపల్లి వెళ్లాలంటే 20 కిలోమీటర్ల దూరం కావటంతో వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు ఇప్పటికైనా గిరిజన సహకార సంస్థ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వెంటనే గూడెం కొత్త వీధి జిసిసి పెట్రోల్ బంకుకు డీజిల్ పెట్రోల్ నిల్వలు హెచ్పీసీఎల్ కంపెనీ నుండి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు వాహన వినియోగదారులు కోరుతున్నారు.



# ఎన్డీ.ఏ కూటమి మద్దతు ఇస్తే స్వతంత్ర అభ్యర్ధిగా పోటీ చేస్తా

### బొత్స సత్యనారాయణను ఓడించే సత్తా నాకుంది -విశాఖ భూములను, విలువైన ఆస్తులును దోచుకుతున్న వారిలో బొత్స కూడా ఒకరు -ఇప్పటికే వరుస ఓటమిలతో కుంగిన వైసిపికి మరో పరాభవం తప్పదు

### తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్




**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 11 :**
ఎన్డీఏ కూటమి తనకు మద్దతు ఇస్తే స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తానని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. బొత్స సత్యనారాయణ ను ఓడించే సత్తా తన కు ఉందని అందుకే తను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని రామ్ తెలిపారు. బొత్స కుటుంబానికి గత ఎన్నికల్లో ప్రజలు హీనాతి హీనంగా బుద్ధి చెప్పినా.. బొత్స సత్యనారాయణ లో ఇంకా మార్పు రాలేదన్నా రు. అందుకే ఓటమి తప్పదని తెలిసినా మేకపో తు గాంభీర్యం ప్రదర్సిస్తున్నారని అన్నారు. విశాఖలో తాను పిలుపునిచ్చిన నేపథ్యంలోనే వైయస్ విజయలక్ష్మి ని ప్రజలు చిత్తుగా ఓడించారు. ఇప్పుడు అదే విధంగా ఎం.పీ.టీ.సీ లు, జడ్పిటిసి లలో కూడా మార్పును తీసుకు వచ్చి అసలైన ప్రజాస్వామ్యం అంటే ఏమిటో రుచి చూపిస్తానని అన్నారు. విశాఖ నగరాన్ని రాజధానిగా తీర్చిదిద్దుతానని ప్రగల్భాలు పలికి.. ఇక్కడే విశాఖ భూములను, విలువైన ఆస్తులును దోచుకుతున్న వారిలో బొత్స కూడా ఒకరని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర గౌరవం నిలబెట్టే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల లో తాను విజయ బావుటా ఎగరవేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే అటు సార్వత్రిక ఎన్నికలలో, జీ.వీ.ఎం.సీ స్థాయి సంఘం ఎన్నికలలోనూ వరుస ఓటమిలతో కుంగిన వైసిపికి మరో పరాభవం తప్పదని రామ్ హెచ్చరించారు. కూటమి నాయకులతో బి.వి.రామ్ భేటీ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కూటమి నాయకులతో ఆదివారం భేటీ అయ్యారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు ఆయన నివాసం వద్ద కలుసుకు న్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ను జనసేన నూతన కార్యాల యంలో భేటీ అయ్యారు. మరోవైపు విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఫోన్లో మాట్లాడారు. బొత్స సత్యనారాయణకు ప్రత్యర్థిగా తెలుగు దేశం పార్టీ నుంచి అభ్యర్థిని ఎవరినీ నిలబెట్టక పోతే తాను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉంటా నని తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా బి.వి. రామ్ కోరారు. ఈ విషయాన్ని తాము అధిష్టానం దృష్టికి తీసుకె ళ్తామని కూటమి నేతలు రామ్ కు తెలిపారు.

## ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన

# పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్లు

**పాఠశాలల అభివృద్ధికి విద్యాభివృద్ధికి కృషి చేయాలని బిబు అశోక్ రెడ్డి సూచన**

**-చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కల్పించిన అశోక్ రెడ్డికి ధన్యవాదాలు**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 11**

కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రెడ్డి చర్ల మండల ప్రాథమికోన్నత పాఠశాలక యాజమాన్య కమిటీకి ఎన్నికైన చైర్మన్లు వైస్ చైర్మన్లు ఆదివారం గిద్దలూరు వెళ్లి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్గా షేక్ సుభాని వైస్ చైర్మన్ గా కె లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రెడ్డిచెర్ల మండల ప్రాథమికోన్నత పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా షేక్ రఫీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ మేరకు షేక్ సుభాని, కే లక్ష్మి, షేక్ రఫీ ఆదివారం కొమరోలు మండలంలోని తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ టిడిపి నేతలు వి. కృష్ణ మోహన్ రెడ్డి ,మల్లికార్జునరెడ్డి, చలిచీమల శ్రీనివాస చౌదరి తదితర నేతల తో కలిసి గిద్దలూరు వెళ్లి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాలల యాజమాన్యం కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ పదవులు కల్పించినందుకు వారు ధన్యవాదాలు తెలియజేస్తూ శాసనసభ్యులు అశోక్ రెడ్డి ఆశయాన్ని నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఆ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ,విద్యాభివృద్ధికి కృషి చేయాలని గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థితోనే పేదరికం దూరమవుతుందని, అందువల్ల ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ డ్రాప్స్ ను తగ్గించాలని అశోక్ రెడ్డి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లను కోరారు. ఆ సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డిని, కొమరోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు, రెడ్డిచర్ల గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు ,కొత్త దుస్తులు విధ్యాసామగ్రి పంపిణీ

**యువనేస్తం అధ్యక్షులు మునిశేఖర్**



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి,ఆగస్టు 11**

ఆదివారం నాడు యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీలోని పిల్లలకు దాతలు సహాయంతో విధ్యాసామగ్రి, ఒక జత బట్టలు పంపిణీ చేయడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ లు తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ ,వినోద్ లు మాట్లాడుతూ గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గిరిజన పిల్లలు బడులకు ప్రతీ రోజు హాజరయ్యేవిధంగా గిరిజన కాలనీలో ఉన్న పెద్దలు మరియు పిల్లల తల్లిదండ్రులు ఇంకనైనా మారి తమ పిల్లలు చదువుకునేలా మార్పు తీసుకొని రావాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు.గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్ అరుణ,మరియు వాలంట్రీలు మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**అర్ధవీడు(బేస్తవారిపేట) పెన్ పవర్ ఆగస్టు 11**

అర్ధవీడు మండలం నాగులవరం గ్రామంలో తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి కొణతం రంగారెడ్డి కుమార్తె లక్ష్మిదేవి మరియు విజయ్ కుమార్ రెడ్డి లకు జరిగిన నిశ్చితార్థ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అనిల్‌కు నివాళులర్పించిన శాసనసభ్యులు కావ్య



**కావలి పెన్ పవర్ ఆగస్టు 11**

కావలి పట్టణంలో పాత్రికేయులుగా పనిచేస్తున్న అనిల్ గుండె నొప్పి కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కావలి రూరల్ మండలం రుద్రకోట్లని వారి నివాసానికి వెళ్లి అనిల్ భౌతికకాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాసనసభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు రుద్రకోట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## 10 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

***రూ. 85,670లు నగదు పట్టివేత***

**ప్రకాశం, పెన్ పవర్ ఆగస్టు 11**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పీ రామరాజు, సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని బడుగులేరు గ్రామశివారు ప్రాంతంలో మధ్యాహ్నం సుమారు మూడున్నర గంటల ప్రాంతంలో కనిగిరి ఎస్సై త్యాగరాజు తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న పదిమంది జూదరులను పట్టుకుని వారి నుండి రూ. 85,670 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని, పట్టుబడిన వారిని అరెస్ట్ చేశారు.



# చర్చి నిర్మాణానికి టిడిపి శ్రేణుల విరాళం





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 11**

మండల కేంద్రమైన భట్టిప్రోలు శివారు అద్దేపల్లి గ్రామ దళితవాడలో ఆంధ్రా క్రీస్తు లూదరన్ చర్చి పునఃనిర్మాణం నిమిత్తం రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి శ్రీ డాక్టర్ కనగాల మధుసూధనప్రసాద్ మరియు వేమూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లిఖార్జునరావు, రాష్ట్ర యస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి సుందరరావు, వేమూరు నియోజకవర్గ యస్సీ సెల్ ఉపాధ్యక్షులు జంగం శ్యాంసన్,భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ కరుణ శ్రీనివాసరావు, వేమూరు తెలుగు యువత ఉపాధ్యక్షులు గొట్టుముక్కల లెనిన్,వేమూరు నియోజకవర్గ యస్సీ సెల్ కార్యదర్శి సురేంద్రకుమార్ పోకూరి తదితరులు నూతన చర్చి పునః నిర్మాణ పనులను పరిశీలించారు . జరుగుతున్న చర్చి పునః నిర్మాణం నిమిత్తం డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్ ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమములో అద్దేపల్లి పారిస్ చర్చి ఫాస్టర్ మద్దిరాల ఆనందరావు,సంఘ పెద్దలు చీకటి మరియదాసు,పప్పుల ప్రసాద్,నీలా డేవిడ్, కామాల శ్రీను,కంభం రమేష్,కనపర్తి సురేష్, కసుకుర్తి భాస్కరరావు, పప్పుల మనోజ్, కనుమూరి సంసోన్, కసుకుర్తి దుర్గరావు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం స్థానిక ఫాస్టర్ గారైనా ఆనందరావు నూతన చర్చి పునః నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ మధుసూదన ప్రసాద్ ను ప్రత్యేక ప్రార్ధనలు చేసి అశ్వీరధించారు.

# అంబేద్కర్ విగ్రహంపై దాడి జాతి పై జరిగినట్టే

**రాజ్యాంగ నిర్మాత విగ్రహం జోలికి వస్తే సహించం**

**గిద్దలూరు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కుందూరు**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 11**

విజయవాడ నడిబొడ్డున వైస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై టిడిపి కార్యకర్తలు, అల్లరి మూకలు దాడి చేయడం జాతిపై జరిగిన దాడిగా చూడాలని మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డిపేర్కొన్నారు. ఇటీవల విజయవాడలోని అంబేద్కర్ విగ్రహంపై దాడి సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలో అరాచకాలు దాడులు జరుగుతున్నాయని, ప్రజలంతా ఇబ్బందులు, భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని తప్పుదారి పట్టిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని నాగార్జున రెడ్డి విమర్శించారు గతంలో ఎప్పుడు కూడా శిలాఫలకాలను,విగ్రహాలను ధ్వంసం చేయలేదని ఇప్పుడు కొత్త సంస్కృతి మొదలైందన్నారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహం జోలికి వస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.



# యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాకావిష్కరణ వేడుక



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 11:**

భట్టిప్రోలు లోని స్థానిక యుటిఎఫ్ భవన్ ప్రాంగణంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ కార్యక్రమాలలో భాగంగా స్వర్ణోత్సవ పతాకావిష్కరణ నిర్వహించబడినది. యుటిఎఫ్ భట్టిప్రోలు మండల శాఖ అధ్యక్షుడు వి సురేష్ కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, సూరేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎం ఆలీ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వెల్లటూరు జీవశాస్త్ర ఉపాధ్యాయులు కే. శివరామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన సభలో కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ" అధ్యయనం- అధ్యాపనం- సామాజిక స్పృహ"యుటిఎఫ్ నిర్మాణానికి ప్రధాన భూమికలని అభివర్ణించారు.సురేష్ కుమార్ ప్రసంగిస్తూ విద్యారంగ పరిరక్షణ మరియు ఉపాధ్యాయ సంక్షేమం యుటిఎఫ్ కు రెండు కళ్ళు వంటివి అని సమ సమాజ నిర్మాణానికి రేపటి పౌరులను తీర్చిదిద్దటమే కామ్రేడ్స్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.సభకు హాజరైన సభ్యులు యుటిఎఫ్ ఉద్యమ పందా,దాని ఎర్రజెండా, చిరస్థాయిగా ఉండాలని పిడికిలి బిగించి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపిన విద్యా కమిటీ చైర్మన్లు





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 11**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కొమరోలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ సుభాని వైస్ చైర్మన్ కొమరోలు లక్ష్మి' రెడ్డిచెర్ల గ్రామ పాఠశాల విద్యాకమీటి చైర్మన్ షేక్ రఫీ మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు విద్యా కమిటీ చైర్మన్లుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కు వారు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, వీరంరెడ్డి కృష్ణ మోహన్ రెడ్డి, ముత్తుముల మల్లిఖార్జున రెడ్డి, శివరామి రెడ్డి, అక్కలరెడ్డి మోహన్ రెడ్డి హుస్సేన్ బేగ్, సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**ఐదు మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

***3080 రూపాయల నగదు స్వాధీనం***



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 11**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సమీపంలోని పొలాల్లో ఆదివారం నిర్వహించిన పేకాట శిబిరంపై కొమరోలు పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. ఆ సంఘటనలో పేకాట ఆడుతున్న ఐదు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3080 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టుగా ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. ఆ కార్యక్రమంలో ఏఎస్ఐ పవన్ కుమార్, కొమరోలు పోలీసు కానిస్టేబుళ్లు ప్రసాద్, నరేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య

**కావలి పెన్ పవర్ ఆగస్టు 11**

కావలి పట్టణంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో భగత్ సింగ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను ఆదివారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శాసనసభ్య లు కావ్య మాట్లాడుతూ, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లు ప్రజలకు వాహ నదారులకు ఎలాంటి ఎలాంటి అసౌకర్య జరగకుండా వేడుకలను నిర్వహిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ పాల్గొన్నారు.



## చందోలు ఎస్సైగా సామి శ్రీనివాస్




**పీవీ పాలెం పెన్ పవర్ ఆగస్టు 11**

చందోలు ఎస్ఐగా అర్. స్వామి శ్రీనివాస్ ఆదివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు ఆయన గుంటూరు స్పెషల్ బ్రాంచ్ లో పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా చందొలు ఎస్సైగా వచ్చారు.గతంలో ఆయన పొన్నూరు,నిజాంపట్నం,నగరం ఎస్సైగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుంది.అలాగే అసాంఘిక కార్యకలాపాల పట్ల కఠినంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.స్టేషన్ సిబ్బంది,పలువురు అధికారులు ఆయనకు శుభాకంక్షలు తెలియజేశారు.

## బాపట్ల రూరల్ సీఐని కలసిన తెదేపా మహిళా నాయకులు



**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 11**

బాపట్ల రూరల్ సీఐ గంగాధర రావు ను నియోజకవర్గ మహిళా నాయకులు కలిశారు.ఆదివారం రూరల్ సీఐ గా గంగాధరరావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందచేసీ శుభాకాంక్షలు తెలియ జేశారు. మహిళా నాయకురాలు పల్లం సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట జూదరుల అరెస్టు రూ 10800/- లు స్వాధీనం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 11**

గిద్దలూరు మండలం వెంకటాపురం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న శిబిరం పై గిద్దలూరు అర్బన్ సిఐ సోమయ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో పేకాట జూదం ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ 10800 /- నగదును స్వాధీనం చేసుకున్నారు జూదరులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 11**

దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి దర్శి నియోజకవర్గంలోని కార్యకర్తల వివాహాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొదిలి రోడ్ లోని కళ్యాణమండపం నందు యోను వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అందరం దొనకొండ మండలం చిట్టే వారి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





## సేవా గుణానికి మరో రూపమే

# ఆత్మీయ బంధు పోలుదాసు రామకృష్ణ

### ఘనంగా పోలుదాసు రామ కృష్ణ జన్మదిన మహోత్సవ, వివాహ దినోత్సవ వేడుకలు

### నిన్న పుట్టినరోజు, నేడు పెళ్లి రోజు వేడుకలు -పలు సామాజిక సేవా కార్యక్ర మాల నిర్వహణ





**చీరాల, ఆగస్టు11,పెన్ పవర్**

చీరాలఎన్.ఆర్.అండ్ పి.యం. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షు నిగా, పలు స్వచ్ఛంద సేవా సం స్థల ప్రతినిధిగా, లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇతర సంస్థలకు స్ఫూర్తి కలిగిస్తూ, సేవా గుణా నికి మరో రూపమే, ఆత్మీయ బంధు పోలుదాసు రామకృష్ణ అని, పలు రంగాల ప్రముఖు లు, పలువురు వక్తలు ప్రశంసిం చారు. చీరాల ఎన్.ఆర్. అండ్ పి.యం. హైస్కూల్ వాకర్స్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో, హై స్కూల్ గ్రౌండ్స్ ఆవరణలో, నిన్న పోలుదాసు రామకృష్ణ జన్మదిన మహోత్సవ వేడుకల ను, నేడు వివాహ దినోత్సవ వేడుకలను, అత్యంత ఘనంగా నిర్వహించారు. పోలుదాసు రా మకృష్ణ పుట్టినరోజు నిన్నకాగా, నేడు పెళ్లి రోజు కావటం ప్రత్యేక తను సంతరించుకుందని, పలు వురు పేర్కొంటూ, రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సం దర్భంగా, చీరాల ఎన్.ఆర్. అం డ్ పి.ఎం. హైస్కూల్ వాకర్స్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో, హై స్కూల్ గ్రౌండ్ నందు, నిరంతరం కొనసాగిస్తున్న సేవా కార్యక్రమా లలో భాగంగా, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. చీరాల హైస్కూల్ గ్రౌండ్స్ నందు పోలుదాసు రామకృష్ణ చేసిన, సామాజిక సేవలను కొనియా డుతూ, రామకృష్ణ ని ఘనంగా సత్కరించి, రామకృష్ణ దంపతు లు ఉన్న ఫోటోని బహుకరించా రు. ఈ సందర్భంగా రామకృష్ణ, నాగ సాయి, వైష్ణవిల సంయుక్త సహకారంతో, కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి రెండు బస్తాలు బియ్యం, నవాబుపేట, పాండు రంగ అనాథ వృద్ధాశ్రమానికి, ఒక బస్తా బియ్యాన్ని అందజే శారు. సభ్యులకు స్వీట్స్ పంపి ణీ చేశారు. కార్యక్రమంలో వాక ర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, గొడవర్తి సుధాకరరావు, గుర్రం బధిరినా థ్, శీరాం రమేష్, అమరా వీ రాంజనేయులు, రమణారావు, నారాయణరావు, పూర్ణచంద్ర రావు, చన్న నారాయణ, బద రి, వాకర్స్ అసోసియేషన్ స భ్యులు, ఆయా రంగాల, సంస్థ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి శుభాకాంక్షలు

### తెదేపా ఎస్సీ నాయకులు



**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు11**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరుపున కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు 18518 ఓట్ల ఆధిక్యంతో అఖండ విజయం సాధించిన శుభసందర్భంగా బడేవారిపాలెం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నలదలపూరు గ్రామ ఎస్సీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నలదలపూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని , ఆర్థికంగా , రాజకీయంగా మరియు సామాజికంగా ప్రాధాన్యత కల్పిస్తానని వారికి భరోసా ఇచ్చినట్లు రమేష్ చంద్ర మీడియాకు తెలియజేశారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో దువ్వూరి దొరబాబు , దువ్వూరి బాబురావు , దువ్వూరి జాన్ , కుడుముల పేతురు , దువ్వూరి శ్రీను , దువ్వూరి సురేష్ , గౌడపేరు ఆందోని , దువ్వూరి ఆంటోని , దువ్వూరి బాబురావు , దువ్వూరి వంశి , దువ్వూరి చిన్న కోటయ్య , దువ్వూరి పాపారావు తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించిన యారవ, బోల్లా





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 11**

పట్టణాలోని ఈత సరదా విద్యార్థులను పసుపులేటి చరణ్ , పసుపులేటి గౌతమ్ మృతి చెందిన విద్యార్థులు ఆదివారం పార్థిహ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల కుటుంబాలను పరామర్శించారు ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి , చిన్న హాజరత్, నాగి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ ,కావిటి సుబ్బయ్య,నాయబ్ రసూల్, షేక్ గౌస్ బాషా, మాచర్ల రెహ్మాన్, రఫీ, కాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు

**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 11**

ఢిల్లీ నుండి విజయంతో హైదరాబాద్ కు తిరిగి వస్తున్నా మాదిగల మహాత్ముడు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కి స్వాగతం పలికెందుకు కార్యాచరణ లో భాగంగా దర్శి నందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ బొంతా యేసుదాసు మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ తొరటి ఆనంద్ మాదిగ , ప్రకాశం జిల్లా అధ్యక్షులు శ్రీ తాళ్ళూరి శేషయ్య మాదిగ నిర్వహిస్తారు. కనుక దర్శి నియోజక వర్గ స్థాయి ఎం ఈ ఎఫ్, ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి, మరియు ఎమ్మెస్ కార్యకర్తలందరు ఈ సమావేశానికి హాజరయ్యారు తెలియజేశారు.




# శ్రీహర్షణీలో ఘనంగా క్రీడా సంబరాలు..







**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,11**

శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా సంబరాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ క్రీడా సంబరాలు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నారు.ఈ క్రీడా సంబరాలను సంస్థ చైర్మన్ గోరంట్ల రవికుమార్ ప్రారంభించారు.విద్యార్థినీ విద్యార్థులకు విద్య తో పాటు, క్రీడ లు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మరియు విద్యార్థిని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు. అందుకే ఇంటర్మీడియట్ కళాశాలను 13 ఎకరాల సువిశాల ప్రాంగణంలో సొంత భవనాలలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిర్మించడం జరిగినది అని అన్నారు.ఈ క్రీడా సంబరాలలో భాగంగా ఆదివారం నాడు బాలికలకు కోకో, టగ్ ఆఫ్ వార్, టెన్నికైట్, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో విజేతలైన విద్యార్థినులను అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల సెక్రటరీ -కరస్పాండెంట్ గోరంట్ల కవిత మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను సమదృష్టితో స్వీకరించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు అని తెలియజేశారు.ఈ క్రీడా పోటీలను మొత్తము షేక్ జిలాని భాషా ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు మాదాసు వినోద్, డేవిడ్ ,ఆనంద్,రవి, రామారావు ,నవీన్,సంజయ్, శ్రీహరి, రామారావు లు ఎంతో క్రమశిక్షణగా జరిపించడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో అపెక్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ శివకోటి రెడ్డి, ఆర్కిడ్స్ స్కూలు కరస్పాండెంట్ జి.అజయ్ కుమార్,శివారెడ్డి, కళాశాల డీన్ దాది ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రమేష్,ఎం ఎస్ ఆర్,కరణం నారాయణ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటో గ్రఫితో బాపట్లకు ఖ్యాతి తెస్తున్న నాగరాజు

## నాగరాజు ఫోటోల్లో గ్రామీణ జీవనం కళ్ళ ముందు కదులుతుంది
## ప్రతిభకు 187 అవార్డులు వరించాయి
## రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో వందల ప్రశంసా పత్రాలు, అవార్డులు సొంతం











సరదాగా ప్రారంభమైన ఫోటో గ్రఫీ ప్రవృత్తిగా, అనంతరం వృత్తిగా మారింది ఫోటో గ్రాఫర్ నాగరాజు . అతను తీసిన ఫోటోలతో ఎన్నో అవార్డులు పొందారు.ఆయన సాధించిన వందల కొద్ది అవార్డుల వలన అంతర్జాతీయంగా బాపట్ల ఖ్యాతి విశ్వ వ్యాప్తం అయింది. ప్రపంచ ఫోటో గ్రాఫి వర్గాల్లో బాపట్ల పేరు నిత్య స్మరణీయమే అనడంలో అతిశయోక్తి లేదు. గ్రామీణ జీవనం,ప్రకృతి సోయగాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలు,పక్షుల కేంద్రాలు, పల్లె పడుచు, చరకా పట్టిన చేనేత ముసలి అవ్వ, మేక పిల్లలు, చిన్నారులు, గోమాత తో పల్లె పడుచు, వర్షంలో తాటాకు కింద కూర్చున్న బాలుడు, చేపల వేట,కుమ్మరి కుండల తయారీ,ఆరు బయట వంట వండుతున్న గృహిణి, బొండా గిరిజన ప్రాంతంలో జీవనం,అరకు కొమ్ము బూర నాట్యం,కట్టెల మోపుతో వెళుతున్న స్త్రీ, రం గోలి,బావి నుంచి తోడిన నీరు తీసుకెళుతున్న గ్రామీణ మహిళ ,పక్షులు,పచ్చ పాము,దేవ గన్నేరు,సముద్రంలో ,చేపల వేట ,నీటిలో కప్ప గంతు,ఇలా చెప్పుకుంటూ పోతే వేల రకాల ఫోటోలు తీసి ఘనత సాధించారు. ఆయన.ఆయన ఫోటో గ్రాఫీ ,సాధించిన అవార్డులు వలన అతని పేరు ప్రఖ్యాతలు విశ్వవ్యాప్తం అయ్యాయి.అలాగే బాపట్ల ఖ్యాతి పెంచేలా చేశాయి.

**గ్రామీణ జీవనం...:** బాపట్ల మండలం సూర్యలంక వెళ్లే రహదారిలో ఒక చిన్న సముద్ర తీర గ్రామం ముత్తాయిపాలెం.ఇక్కడ నివసించే పమిడి బోయిన వెంకట శివ నాగరాజు వృత్తి ,ప్రవృత్తి ఫోటోగ్రఫీనే.తల్లి తండ్రులు వ్యవసాయం తో పాటు కుల వృత్తి కల్లు గీత కార్మికులు.నాగరాజు పదవ తరగతి వరకు విద్యనభ్యసించారు.5 వ తరగతి వరకు గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో చదివారు. హై స్కూల్ విద్య బాపట్ల మునిసిపల్ హై స్కూల్లో జరిగింది. 10 వ తరగతి 1991 లో బ్యాచ్ విద్యార్థి .పది పూర్తయ్యాక వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలోని స్థిర పడ్డారు.ఆర్మీ,పోలీస్ ఉద్యోగాలకు ప్రయత్నించి రాకపోవడంతో వ్యవసాయం చేస్తూ కాలం గడిపారు.కానీ ఇది కాదు కదా జీవితం అనే ఆలోచన ఎప్పుడు తొలిచేది.ఏదో చేయాలి అనే తపన ఉండేది.

**తొలిసారి కెమెరా పట్టిన అనుభవం...:** 2010లో బాపట్ల వ్యవసాయ కళాశాల ఎదురుగా ఎస్.ఎస్.స్టూడియో ఉండేది.స్టూడియోని పులుగు నాగేశ్వర రెడ్డి నిర్వహించేవారు.ఆయనతో ఏర్పడిన పరిచయం, స్నేహంగా మారింది.ఖాళీ సమయాల్లో స్టూడియో వద్దే ఉండేవాడిని.ఒక రోజు పెళ్ళి ప్రోగ్రామ్ కు ఫోటోలు తీయడానికి సహాయకుడు రాక పోవడంతో సరదాగా నన్ను తోడుగా తీసుకెళ్లారు.ఆయన వీడియో తీస్తూ ఫోటోలు నన్ను తీయమన్నారు. కానీ ఎలా తీయలో తెలీదు. కొంత భయం కూడా వేసింది. అయితే మా గురువు రెడ్డి గారు కొన్ని టెక్నిక్ లు చెప్పారు.దాంతో నాలో భయం పోయింది.ఫోటోలు తీసాను. మూడు రోజుల పాటు జరిగిన వివాహ వేడుకలో నేనే మొత్తం తీసాను. వాటిలో కొన్ని బాగా రాలేదు. అయినా గురువు గారు ఏమి అనలేదు.

**ఫోటో గ్రఫీ పై పెరిగిన ఉత్సాహం...:** ఉమ్మడి ప్రకాశం జిల్లా వేటపాలెం కు చెందిన రూట్ సెట్ అనే సంస్థ ఫోటో గ్రఫీ కు సంబంధించిన 21 రోజుల ట్రైనింగ్ కోర్సు ప్రకటనను చూసి అప్లై చేసాను.అక్కడ శిక్షణ లో భాగంగా పలు ప్రాంతాలకు వెళ్లి ఫోటోలు తీయాలి.అలా ఎన్నో తీసాను.నేను తీసిన ఫోటోలతో పాటు నా సహచర విద్యార్థుల ఫోటోలు అన్ని కలిపి పోటీ పెట్టారు.ఈ కాంపిటిషన్ లో ఉత్తమ ప్రతిభ కు ప్రశంసా పత్రం అందించారు.

**తొలి సారిగా అవార్డు దక్కడం ప్రేరణ..:** తొలి సారి ప్రశంసా పత్రం అందడం ఎంతో ప్రేరణ ఇచ్చింది. ఆ స్ఫూర్తితో తో గ్రామంలో మా గురువు రెడ్డి గారి సహకారంతో ఫోటో స్టూడియో ఏర్పాటు చేసాను.అప్పటి నుంచే ప్రోగ్రాములు లేని ఖాళీ సమయాల్లో పరిసర గ్రామాల్లో మత్స్యకారుల జీవన విధానంపై ఫోటో లు తీసేవాడిని. ఆ ఫోటోలను పలు పోటీలకు పంపించాను. అవార్డులు సాధించాను.తర్వాత కాలంలో గుంటూరు ఉప్పల పాడు పక్షుల కేంద్రం,గోదావరి జిల్లాలోని జగ్గన్న తోట అనే గ్రామంలో ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమ రోజు జరిగే ప్రభల తీర్థం లో తీసిన ఫోటోలకు జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాను.విశాఖపట్నం అరకు లోయలో ని ప్రకృతి సోయగాలు తన కెమెరా కంటిలో కొత్త రూపు దాల్చాయి. హైద్రాబాదు నెహ్రు జూ పార్కులో జంతులపై తీసిన స్పాట్ ఫోటో పోటీలో మెరిట్ పత్రం దక్కింది.

**అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు..:** ఒరిస్సా రాష్ట్రంలోని ఓనక ఢిల్లీ అనే గ్రామంలో ని బొండా తెగకు చెందిన గిరిజన జీవన విధానాన్ని కెమెరాలో బంధించాను .ఆ ఫోటోలను జాతీయ,అంతర్జాతీయ పోటీలకు పంపగా,జాతీయ స్థాయిలో కాంస్య పతకం,అంతర్జాతీయ స్థాయిలో మెరిట్ సర్టిఫికెట్ దక్కింది .తమిళనాడు మహాబలి పురం లో దేవాలయాలయం ఫోటోలను నేపాల్ ఫోటో ఫెస్టివల్ కు పంపగా ప్రతిభ పురస్కారం దక్కింది.భవిషత్తు అంతర్జాతీయ స్థాయిలో ఫోటో గ్రాఫర్ గా ఫోటోలు తీయాలని ఆశగా ఎదురు చూస్తున్నారు.వైల్డ్ లైఫ్ ఫోటో గ్రఫీలో రాణించాలని ,అలాంటి అవకాశం ఎవరైనా ఇస్తే తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆశగా ఉందన్నారు.

**ఫోటో తీయడం కోసం రూపాయలు ఖర్చు...:** ఫోటోలు తీయడానికి కెమెరాలు,లెన్సుల కోసం లక్షల రూపాయలు ఖర్చు పెట్టాను.అలాగే ఆయా ప్రాంతాలకు వెళ్ళటానికి కూడా లక్షల్లో నే ఖర్చు పెట్టాను అన్నారు నాగరాజు.ఫోటో గ్రఫీని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రతిభ గల ఫోటో గ్రాఫర్ లను ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.జాతీయ అంతర్జాతీయ ఫోటో గ్రఫీ పోటీల్లో పాల్గొనే ఫోటో గ్రాఫర్లకు ప్రభుత్వం సహకారం అందించాలి.ప్రతి ఏడాది వరల్డ్ ఫోటో గ్రఫీ రోజు రాష్ట్ర ప్రభుత్వం పోటీలు నిర్వహించేది.కోవిడ్ కారణంగా నిర్వహించడం లేదు.ప్రస్తుతం కోవిడ్ ప్రభావం అంతగా లేని సందర్భం.కావున పోటీలను తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు.

**నాగరాజు సాధించిన అవార్డులు ప్రశంసా పత్రాలు...:** నాగరాజు ప్రపంచవ్యాప్తంగా పలు పోటీలకు పోటోలు పంపించారు.అలా పంపిన పోటీలకు అంతర్జాతీయ స్థాయిలో వందల కొద్ది అవార్డులు,మెడల్స్ , ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఇప్పటి వరకు 94 జాతీయ,80 అంతర్జాతీయ,13 దేశీయ అవార్డులు అందుకున్నారు.వీటిలో బంగారు,రజత ,కాంస్య పతకాలు ఉన్నాయి.వందల కొలది ప్రశంసా పత్రాలు ఉన్నాయి.ఇంతటి ఘన కీర్తి సాధించిన నాగరాజు కు ప్రభుత్వం గుర్తించి సముచిత స్థానం కల్పించాలని కోరారు.

**భవిష్యత్తు ప్రణాళిక...:** భవిష్యత్తులో తమ గ్రామంలోని ఒక స్టూడియో నిర్మించి ఔత్సాహిగా ఫోటోగ్రాఫర్లను తయారు చేయాలన్నది తన ఆశయం అన్నారు. అలాగే ఫోటోగ్రఫీలో చోటు చేసుకుంటున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కొత్త తరాలకు అందించే దిశగా ఆలోచన చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే తాను ఎన్నో వర్క్ షాపులకు హాజరై శిక్షణ పొందినట్లు చెప్పారు. కళ అనేది సాగరవంత లోతైనదని, వెళ్లే కొద్దీ ఇంకా ప్రయాణం ఉంటుందన్నారు. ఇది అంతం లేని కలగా అభివర్ణించారు. కళాకారుడు ఇప్పుడు నిత్య విద్యార్థిగా ఉంటూ కొత్త అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూనే ఉంటాడని చెప్పారు. తన అనుభవాన్ని నేటి తరాలకు అందించడమే ఆశయంగా ముందుకు వెళుతున్నానని వెల్లడి చేశారు.

**కథనం**
**మొహమ్మద్. ఖాజా జిల్లా బ్యూరో**

# మన్నవ విజయ కుమారి ఘనంగా ప్రథమ వర్ధంతికి స్కాలర్షిప్ పంపిణీ

పాల్గొన్న శాసనసభ్యులు కావ్య





**కావలి పెన్ పవర్ ఆగస్టు 11**

కావలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు నెల్లూరు జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు మనవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయ కుమారి వారి దగ్గర దూరమై సంవత్సరం కావస్తున్న సందర్భంగా ఆదివారం జనతాపేటలోని నవాబు బిల్డింగు దగ్గర తన నివాసములు ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. మొదటిగా మన్నవ విజయ్ కుమారి చిత్రపటానికి కుటుంబ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం మన్నవ విజయ్ కుమారి జ్ఞాపకార్థంగా పేద ప్రజలకు స్కాలర్షిప్ న్ని స్థానిక శాసనసభ్యుల ద్వారా అందజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ, వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థంగా ఈ స్కాలర్షిప్ను పేద విద్యార్థులకు అందజేయడం ఎంతో అభినందనీయమని అలాగే, కావలి నియోజకవర్గం సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర కుటుంబ సభ్యులు ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం శుభసూచకమని వారు తెలిపారు. పార్టీకి సీనియర్ నాయకులుగా ఎన్నో సేవలు అందించిన మన్నవ రవిచంద్ర అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నవ కుటుంబ సభ్యులు కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ అలేఖ్య టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# జీవో 117ను రద్దు చేయాలి

## ఏపీటీఎఫ్ డిమాండ్







**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 11**

గత ప్రభుత్వము ఇచ్చిన 117 జీవోను రద్దు చేసి, ప్రమోషన్స్ ఇచ్చిన తరువాత మాత్రమే సర్దుబాటు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయంలో సంఘ జోనల్ సమావేశం జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన జరిగినది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే పాత ఉత్తర్వులు రద్దు చేయాలని, గతంలో ఉన్న జీవో 53ను పునరుద్ధరించి దాని ప్రకారం హేతుబద్ధీకరణ చేపట్టాలని కోరారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు ఒంగోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్కూల్స్ లో రెండు మాధ్యమాలు ఉండాలని, ప్రతీ హైస్కూల్ కి ప్రధానోపాధ్యాయుల పోస్ట్ తప్పనిసరిగా ఉంచాలని కోరారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఇండ్ల ప్రసాద్ మాట్లాడుతూ 2003 డి యస్ సి వారికి వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలనీ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలనీ కోరారు. జిల్లా నాయకులు నజీర్ బాషా మాట్లాడుతూ ప్రమోషన్ క్యాడర్ లో సర్వీస్ రెగ్యులరై జేషన్ ప్రక్రియ చేపట్టాలని, సర్దుబాటు ప్రక్రియ లో అవకతవకలు లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఆరు మండలాల ఏపీటీఎఫ్ నాయకులు హజరత్ రెడ్డి, తోట శ్రీనివాసులు, జె యస్ ఆనంద్ బాబు, బివియస్ ప్రసాద్, కె రామమోహన్, పాకల శ్రీను, బి హరిబాబు, యన్ రమేష్ బాబు, జి శ్రీకాంత్, దండే శ్రీనివాసులు, రఫీ, గూడల హరిబాబు, కె వి భాస్కర్ రెడ్డి, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ సాల్మన్, పి గోపాల కృష్ణ , వి.సుబ్బారెడ్డి, భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ జుడీషియల్ సర్వీసెస్ ద్వారానే

# న్యాయ మూర్తుల ఎంపిక చేయాలి

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 11**



ఇండియన్ జ్యుడీషియల్ సర్వీస్ ద్వారానే న్యాయమూర్తుల ఎంపిక చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు దేశ ప్రధాని మోడీకి లేఖ వ్రాశారు. ఆదివారం ఈ సందర్భంగా భట్టిప్రోలు ఆయన మాట్లాడుతూ దేశంలో 1950 లో సుప్రీంకోర్టు ఏర్పాటు జరిగినదని,1980 వరకూ అనగా 30 సంవత్సరాల కాలంలో ఒక్క బిసి,దళిత వర్గాలకు చెందిన వారు ఒక్కరికీ కూడా సుప్రీంకోర్టు లో జడ్జి లుగా అవకాశం దక్కలేదన్నారు.1983 లో కేంద్రంలో న్యాయ శాఖా మంత్రి గా శివశంకర్ అనేక సంస్కరణలను అమలు చేశారు, అందువల్లే సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులుగా బిసి,దళిత వర్గాలకు చెందిన వారు ఎంపికైయ్యారన్నారు. అనేక రాష్ట్రాల్లో సిఎం బంధువుల కులానికి చెందిన వారు హైకోర్టు లో జడ్జ్ లుగా ఎంపికైనారని, అందుచేత ఇండియన్ జుడీషియల్ సర్వీసెస్ ద్వారా ఎంపికైన వారికి సుప్రీంకోర్టు,హైకోర్టు, జిల్లా జడ్జ్ లుగా నియామకం చేయాలని శ్రీనివాసరావు ప్రధాని మోడీ కి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.అప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కలలు సాకారం చేసేందుకు అవకాశం ఉంటుందని వేల్పూరి పేర్కొన్నారు. ఆత్మగౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం శివశంకర్ చేసిన పోరాటం చరిత్రలో గొప్పదన్నారు.రాజ్యాంగాన్ని కాపాడాలని మోడీ కి విజ్ఞప్తి చేశారు.తెలుగు రాష్ట్రాలలో కేవలం ఒకటి రెండు కులాలు న్యాయ వ్యవస్థను కబ్జా చేశారని,జగన్ 10 సంవత్సరాల నుండీ కోర్టు కు వెళ్లకుండా బయట ఉండటమే దానికి నిదర్శనమని శ్రీనివాసరావు పేర్కొన్నారు.కొలీజిఎం వ్యవస్థ ద్వారా జడ్జ్ ల ఎంపిక సరికాదన్నారు. పారదర్శకత కోసం, అందరికీ న్యాయం కోసం ఇండియన్ జుడీషియల్ సర్వీసెస్ ప్రవేశపెట్టి న్యాయ వ్యవస్థ ను బలోపేతం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

# అడ్డులేని ఆక్రమణలు..

# అంతులేని అవస్థలు...!?

**కాల్వలపైనే శాశ్వత నిర్మాణాలు**
**షాపుల కన్నా ..**
**ఎదురు ఖాళీ స్థలాలకే డిమాండ్...**
**ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**
**ఆదేశాలతో అధికారులు**
**మెద్దు నిద్ర వీడుతారా....**



వైసిపి కార్యాలయం వద్ద జాతీయ రహదారి సర్వీసు రోడ్డు కనబడకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహణ



అర్ వి యస్ సివి యస్ హైస్కూల్ వద్ద రోడ్డుపై




రైతు బజార్ పక్కన మోడ్రన్ షాపింగ్ కాంప్లెక్స్




నరసరావుపేట రోడ్డులోని రోడ్డు మార్జిన్ ఆక్రమించుకుని నిర్వహిస్తున్న షాపులు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 11:**

పట్టణంలో పెరిగి పోతున్న ఆక్రమణపై చర్యలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఉపక్రమించారు. ప్రజల ఆకాంక్షలను అర్ధం చేసుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సమస్య తీవ్రతను గుర్తించారు. వెంటనే మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేశారు. దీంతో పట్టణ ప్రజల్లో హర్షతిరేకలు వ్యక్తమౌతున్నాయి.

డ్రైన్లు,సర్వీసురోడ్లు, ప్రభుత్వ స్థలాలు కావేమి ఆక్రమణలకు అనర్హం అంటూ చిలకలూరిపేట పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. తెల్లారి లేచే సరికి పెద్ద వాణిజ్య సదుపాయాలే వెలుస్తున్నాయి. పట్టణంలో సుమారు లక్షకు పైగా జనాభా నివసం ఉంటుండగా , మరో లక్షలకు పైగా ప్రజలు తమ రోజువారి పనుల కోసం పట్టణాన్ని సందర్శిస్తుంటారు. ఈ జనాభాకు తగినట్లు రహదారి విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ, ఆక్రమణల తొలగింపు వంటి చర్యలు లేకపోవడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ పాలన కాలంలో కనీసం ఆక్రమణల తొలగింపుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, పెరుగుతున్న అక్రమణలను చోద్యం చూసి చూడనట్లు వదిలివేశారు. ఎప్పుడో ఒకసారి మాత్రం నరసరావుపేట రోడ్డు నుంచి కాల్వల్లో పూడికలు తీయటానికి ప్రయత్నం చేసి మమ అనిపినించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అక్రమణల ఊసే ఎత్తకపోవడంతో తామరతంపరగా పెరుగుతునే ఉన్నాయి. ఇటీవల మున్సిపల్ సమావేశంలో సైతం కౌన్సిల్ సభ్యులు పెరుగుతున్న ఆక్రమణల గురించి ప్రస్తావించటం పెరిగిన సమస్యకు అద్దం పట్టింది. అసలు ఆక్రమణల సమస్య ఇంత తీవ్రంగా మారటానికి కారణాలు ఏమిటి?. ఇందుకు భాధ్యులెవరు..? తీసుకోవాల్సిన చర్యలేమిటి అని ఒకసారి సమీక్షించుకుంటే...

**కాల్వలపైనే శాశ్వత నిర్మాణాలు**

పట్టణంలోని 12 ప్రధాన కాల్వలపై అక్రమ కట్టడాల వలన కనీసం కాల్వల్లో పూడికలు తీసే పరిస్థితి కూడా లేదని మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది గతంలోనే చేతులెత్తేశారు. కొన్ని ప్రాంతాల్లో పెరిగిన ఆక్రమలతో లక్షలాది రూపాయాలు వెచ్చించి వేసిన కాల్వలు ఎక్కడ ఉన్నాయో వెతుక్కనే పరిస్థితి నెలకొంది. నరసరావుపేట రోడ్డు నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాల్వల ఆనవాళ్లు కనపించవు.మార్కెట్ ప్రాంతం . మెయిన్‌బజార్, కోట్ల బజార్, అర్. వి .యస్. సివి. యస్. హైస్కూల్ రోడ్, కాంప్లెక్స్. కళామందీర్ సెంటర్. కేబి రోడ్డు. సాయి కార్తిక సినిమా హాల్ పక్కన సంజీవ్ నగర్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా. నర్సారరావు పేట రోడ్డు లోని పాత పశువుల సంత ఎదురుగా ఉన్న ఐటీసీ కంపెనీకి అనుకొని కొంతమంది వ్యక్తులు స్థలాలు ఆక్రమించుకొని అద్దెలకిస్తూ నెల నెల వేలల్లో అద్దెలు వసూలు చేస్తున్నారు,ఎన్ ,అర్,టి ,సెంటర్ సామ్రాట్ హోటల్ పక్కన విడుదల లక్ష్మి నారాయణ కాంప్లెక్స్ లో షాపుల నిర్వాహకులు ఏకంగా జాతీయ రహదారి పక్కన గల స్టేట్ బ్యాంక్.ఐసీఐ బ్యాంక్,విజయ బ్యాంక్ . ట్రెండ్స్ బట్టల షోరూమ్. గుండెకు చికిత్సలు,అత్యవసర యాక్సిడెంట్ కేసులు చికిత్సనందించే హాస్పిటల్స్.స్కూల్ ,కాలేజీలకు వెళ్ళే విద్యార్థులు నిత్యం ప్రయాణించే సర్వీసు రోడ్డు కనబడకుండా రోడ్డు పైనే ఫాస్టు ఫడ్ సెంటర్ నడుపుతున్నాడు ఇవే గాక ఇతర ప్రాంతాల్లో కాల్వపైకి దుకాణాలు ముందుకు వస్తుంటాయి. మరికొన్ని ప్రాంతాల్లో నివాసాల వెనుక భాగంలో కాల్వలు ఉండటం వల్ల ఈ ప్రాంతంలోనూ కాల్వలో పూడికలు తీసే వీలు లేదు. పట్టణంలోని ఏ మూల చూసినా ఎక్కడో చోట కాల్వల ఆక్రమణ యద్దేచ్చగా కొనసాగుతుంది. మున్సిపాలిటీలో ఫుట్‌పాత్‌లు కబ్జాకు గురయ్యాయి. ఎవరికి నచ్చినట్టు వారు నిర్మాణాలు చేపట్టి కాల్వలను మూసేశారు. వెరసి వాన పడితే పట్టణ రహదారుల రూపే మారిపోతోంది.

**షాపుల కన్నా ..ఎదురు ఖాళీ స్థలాలకే డిమాండ్...**

షాపుల అద్దె కన్నా ముందు భాగం ఉండే మున్సిపల్ ఖాళీ స్థలాలకే డిమాండ్ ఎక్కువగా ఉంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొంతమంది తాత్కాలికంగా మరికొంతమంది శాశ్వతంగా ఆక్రమణలకు తెరలేపారు. తమ షాపులకు అనుగుణంగా శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. ఇంకొందరు బడ్డీలు, నాలుగు చక్రాల బళ్లు ఏర్పాటు చేశారు. అక్కడితో ఆగకుండా తమ షాపుల ముందు మెయిన్‌రోడ్‌పైనే అదనంగా బల్లలు వేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రైతు బజార్ పక్కనే ఉన్న ఓ కాంప్లెక్స్ యజమాని అయితే షాపు ఎదురు ఉన్న ఖాళీ స్థలాన్ని రోజు వెయ్యి రూపాయాలు చొప్పున అద్దె వసూలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఇదే షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉండే ప్రదేశంలో శాశ్వతంగా దుకాణాలకు అద్దెకు ఇవ్వడం విస్తుపోయే నిజం.

**ఖాళీ స్థలం కనపిస్తే కబ్జానే...**

పట్టణంలో బావులు మాయమయ్యాయి. సత్రాలు ఎక్కడున్నాయో తెలియదు. కమ్యూనిటీ అవసరాల కోసం కేటాయించిన స్థలాలు కబ్జాకు గురయ్యాయి. సర్వీసు రోడ్లపైనే దుకాణాలు వెలిసాయి. బావులు ఆక్రమించి శాశ్వత ఇళ్లు వెలిసాయి. సర్వీసు రోడ్డుపై ఉన్న స్థలం ఆక్రమించి ఓ పెద్ద మనిషి నెలకు లక్షలు గడిస్తున్నాడు. మరో వైపు నరసరావుపేట రోడ్డులో ఖాళీ స్థలం లేకుండా శాశ్వత దుకాణాలు వెలిశాయి. పట్టణంలో ఎక్కడ ఏ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ దుకాణాలు వెలుస్తున్నాయి.

**అధికారులు మొద్దు నిద్ర వీడరా...**

ఇదంతా అధికారులకు తెలియకుండా జరుగుతుందా అంటే అనుమానమే. ఒకవైపు రాజకీయ పలుకుబడి, మరోవైపు ఆక్రమణదారుల నుంచి అందే మాముళ్లు అధికారుల కాళ్లు కట్టేస్తున్నాయి. వాణిజ్య సముదాయాలకు ప్లాన్లు మంజూరు చేసే క్రమంలోనే వాటికి పార్కింగ్ స్థలం ఎక్కడ కేటాయించారు..? ఆ ప్రకారమే నిర్మాణం కొనసాగుతుందా అనే అంశాలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పరిశీలించాల్సి ఉంటుది. కాని ఇవేమి జరగవు. అవన్నీ కాగితాలకే పరిమితమౌతున్నాయి. బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసే క్రమంలో రోడ్డు వెడల్పా ఎంత ఉందన్న విషయాన్ని ప్రాతిపదిక. తీసుకుంటారు. నిర్ధేశించిన ప్రమాణాలకన్నా తక్కువగా ఉంటే వాటాకి అనుమతి నిరాకరిస్తారు. కాని అధికారులు నిర్ధేశించుకున్న రుసుము చేతికి అందిందా లేదా అన్న అంశాన్ని ప్రాతిపదికపైనే అనుమతులు లభిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో సమస్యకు పరిష్కారం లభిస్తుందా**

ట్రాఫిక్‌కు, పారిశుధ్యానికి, ప్రజలకు అన్ని విధాలుగా అనర్ధాలకు కారణమౌతున్న ఆక్రమణల తొలగింపుపై కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటిల్లారావు కూడా ఈ విషయంపై దృష్టి సారించటంతో అక్రమణల సమస్యకు పరిష్కారం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ప్రత్తిపాటి పుల్లారావు అధికారంలో ఉన్న సమయంలో ఆక్రమణలు తొలగించి, ప్రజల కష్టాలు తొలగించిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. తిరిగి ఇదే విధంగా ఆక్రమణల తొలగింపులు కొనసాగుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆకాంక్షలను మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సంయుక్తంగా ఆక్రమణలపై దృష్టి... సారించి కార్య రూపంలో పెడితే వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చేవారికి స్కూల్ కాలేజీలకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థులకు,ట్రాఫిక్ సమస్య తో పాటు రోడ్డు ప్రమాదాల బారినుంచి కొంత ఉపశమనం లభిస్తుందని పురప్రజాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



జాతీయ రహదారిపై రోడ్డు మార్జిన్ ఆక్రమించుకుని మొక్కల వ్యాపారం



సాయి కార్తీక్ థియేటర్ పక్కన రోడ్డుపైనే టిఫిన్ హోటల్ చాయ్ హోటల్ నడుపుతున్న దృశ్యం



పాత సంత ఎదురు రోడ్డు మార్జిన్ ఆక్రమించిన రోడ్డుపైనే పాస్పోర్ట్ సెంటర్ నిర్వహణ

# ద వింజమూరు ఆటోమొబైల్స్ డీలర్స్ టెక్నికల్ వర్క్స్ హెల్పర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక..!



**వింజమూరు పెన్ పవర్ ఆగస్టు 11**

వింజమూరు మండలం లోని పట్టణంలో వివిధ రకాల మెకానిక్ వర్కర్స్ ఆటోమొబైల్స్ షాపులు చేతివృత్తులు వారు యూనియన్ గా ఏర్పడి కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ద వింజమూరు ఆటోమొబైల్స్ డీలర్స్ టెక్నికల్ వర్క్స్ హెల్పర్ అసోసియేషన్ గా నామకరణం చేసుకున్నారు. స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో వర్కర్లు షాపుల యజమానులు మెకానికులు శనివారం సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడిగా అంకినపల్లి రఘురామిరెడ్డి ఉపాధ్యక్షులుగా గువ్వల సుబ్బారెడ్డి సెక్రటరీగా గంధ్ర సీతారామరెడ్డి ట్రెజరీగా వెదులూరి బాల బ్రహ్మాచారి జాయింట్ సెక్రటరీగా కదిరి రంగారావు టౌన్ సెక్రటరీగా గువ్వల రవీంద్రారెడ్డి ఈసీ నంబర్లుగా ఎస్.కె గౌస్ బాషా మధు రెడ్డి రమణారెడ్డి ఉదయగిరి శ్రీనివాసులు ఎస్.కె రఫీ సర్వేపల్లి రామ బ్రహ్మాచారి ఎస్.కె రఫీ కోనా ప్రసాద్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ముఖ్యంగా ఆటోనగర్ ఏర్పాటు చేస్తే మొబైల్ షాపులు మెకానిక్ షెడ్లు పట్టణాన్ని వదిలి అక్కడికి వెళ్లేందుకు సిద్ధమని తీర్మానం చేశారు. ప్రతి ఒక్క వర్కరు షాపు యజమానులు సభ్యత్వం తీసుకునేందుకు తీర్మానం చేసుకున్నారు. కమిటీ పదవి కాలం మూడు సంవత్సరాలు రెండు సంవత్సరాలలో కావాలంటే కమిటీని రద్దు చేయవచ్చు. అందరం ఒక కుటుంబ సభ్యుల వలె ఉంటూ ఎవరికైనా ఆపద వస్తే కమిటీ తీర్మానం మేరకు సహాయం చేస్తారు. ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారిని ఆటోనగర్ కోసం వినతి పత్రం అందజేసియాలని, తీర్మానం చేశారు. అందరూ ఏకాభిప్రాయంతో ప్రశాంతమైన వాతావరణంలో అహ్లాదకరంగా సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానికులు టాక్టర్ మెకానికులు ఆటోమొబైల్స్ షాప్ ల వారు ఎలక్ట్రికల్స్ కొయ్యల దుకాణాలు వర్కర్స్ తదితర మెకానికులు షాపుల యజమానులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 11**

గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జోగు మోహన్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సీఐ వీర సోమయ్యను సత్కరించిన గిద్దలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 11**

గిద్దలూరు అర్బన్ సీఐ గా ఎన్నికల విధుల నిమిత్తం గిద్దలూరు వచ్చిన సీఐ వై వీ సోమయ్య. ఎన్నికల విధులు సమర్ధ వంతంగా నిర్వహించి మండల ప్రజల మన్ననలు పొందారు. సమస్యలపై వచ్చిన వారికి చట్టపరమైన న్యాయం అందేలా కృషి చేశారని గిద్దలూరు ప్రజలు అభినందిస్తున్నారు. సౌమ్యుడు, మృదుస్వభావి అయినా సీఐ గిద్దలూరు కు రావడం అదృష్టం గా భావిస్తున్నామని గిద్దలూరు మండల ప్రజలు కొనియాడుతున్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు బదిలీ పై వెళుతున్న సీఐ సోమయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. రాధాకృష్ణుల జ్ఞాపికను బహూకరించి సీఐ పట్ల ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ నాయకులు బూన బోయిన చంద్ర శేఖర్ యాదవ్, బిల్లా రమేష్, షాహేన్షా వలి,లొక్కు రమేష్, పందీటి రజనీ కుమార్, గుర్రం దానియెల్, మండ్ల శ్రీనివాసులు, కడియం శేషగిరి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## వివాహా రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 11**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో శివపురం వెంకట ప్రభాకర్ రావు వార్డెన్ కుమార్తె వెంకట రామ సాహిత్య వెంకటేశ్వరరావు' ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి సేవలో ఆకుపాటి వెంకటేష్



**పెన్ పవర్ పామూరు ఆగస్ట్ 11**

ప్రకాశం జిల్లా లోని ప్రముఖ పుణ్య క్షేత్రం కోయిలంపాడు గ్రామము నందు శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో టీడీపీ నాయకులు పామూరు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ వారి మిత్రబృందం ప్రతేక పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. తదుపరి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ గారు, కొమ్మినేని వెంకట్రావు గార్లు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్ధా ప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంట నీరుకట్టు రసూల్, గాడి మాలకొండయ్య , గంధం వీరనారాయణ , బండి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌రెడ్డికి లేదు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 11:**

అయిదేళ్లు అధికారం వెలగబెట్టి అన్నివిధాలుగా రైతుల ఉసురు తీసిన జగన్ రెడ్డి మొసలికన్నీళ్లు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, తెలుగు దేశం పార్టీ చిలకలూరిపే ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండవ స్థానం, రైతు ఆత్మహత్యల్లో మూడవ స్థానంలో ఏపీని నిలిపిన ఘనుడికి అసలు రైతు సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. వైకాపా అయిదేళ్ల పాలనలో రైతులకు అప్పులు, ఆత్మహత్యలు, కన్నీళ్లే మిగిలినా కనీసం ఏ ఒక్కర్ని పరామర్శించిన పాపాన పోని వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. పంటల బీమా చెల్లించలేదు, రైతులపై చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆదివారం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి ఈ మేరకు నిప్పులు చెరిగారు. అయిదేళ్ల ఏలుబడిలో కనీసం అయిదుసార్లు కూడా రైతుల్ని కలవని వ్యక్తి, తుపాను బాధితులను చూడ్డానికి కూడా రెడ్‌కార్పెట్ లపై వెళ్లిన వ్యక్తి ఇప్పుడు ఏదేదో మాట్లాడడం చూస్తుంటే వింతగా ఉందన్నారు. జగన్ పాలనలో సగటున ఏడాదికి 1100మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారనే విషయాన్ని మరిచి పో యారా నిలదీశారు. జగన్ పాలనలో రైతు సంక్షేమానికి అన్నీ చేసి ఉంటే అదే కాలానికి రాష్ట్రం రైతుల అప్పుల్లో దేశంలోనే ఎందుకు అగ్రస్థానంలో నిలిచింది? ఒక్కో రైతు నెత్తిన సగటున 2.5 లక్షల అప్పులు ఎందుకు నమోదయ్యాయో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో 2023 ఖరీఫ్‌లో 1.38 కోట్ల ఎకరాల్లో పంటలు సాగైతే కేవలం 64 లక్షల ఎకరాలకే బీమా చేసింది వాస్తవమా కాదా అనేది చెప్పాలన్నారు. తెగుళ్లతో నష్టపోయిన మిరప రైతులకు పరిహా రం ఇవ్వకుండా తుపానులతో నష్టపోయిన ధాన్యం రైతులను కనీసం



ఆదుకోకుండా ఇప్పుడు వచ్చి ఉత్తుత్తి ప్రేమలు ఒలకబోయడం ఎందుకని ప్రశ్నించారు. జగన్ అయిదేళ్ల పాలనలో మొత్తం రూ.10వేల కోట్ల వరకు రైతులకు బకాయిలు పెట్టి వారిని నిండా ముంచారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. ఆ మొత్తం బకాయిల్లో పంటల బీమా ప్రీమియం బకాయిలే రూ. 1252 కోట్లు పెండింగ్‌లో పెట్టారని, అలాంటిది ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని చంద్రబాబు ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండంటే రెండే నెలలు అవుతోంది. ఇక్కడ ప్రభుత్వం కుదురుకున్నదే లేదు. ఇంతలోపే జగన్ శోకాలన్నీ కేవలం తన స్వార్ధ రాజకీయం కోసమే అన్నది ప్రజలందరు గమనిస్తున్నారని, జగన్ కాస్త సిగ్గు తెచ్చుకుంటే మేలని హితవు పలికారు ప్రత్తిపాటి పుల్లారావు.

## డివిజన్ బులియన్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### హాజరైన కావలి శాసనసభ్యులు కావ్య

**కావలి పెన్ పవర్ ఆగస్టు 11**

పట్టణంలో కావలి డివిజన్ బులియన్ అండ్ పాన్ బ్రోకర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రారంభం కాబోతుందని దీని ద్వారా కావలి నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు. బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. న్యాయంగా వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులకు ఎప్పుడు అండగా ఉంటామని ప్రజలు పాలకులు, వ్యాపారులు అందరి కలిసికట్టుగా కావాలని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ నూతనంగా ఎన్నికైన బులియన్, మర్చంట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం చేశారు.



## నేతాజీ సేవా సమితి సామాజిక సేవలు ప్రశంసనీయం

### ఇన్ క మ్ టాక్స్ అధికారి మురళి

### దేశం కోసం పోరాడిన వారిని సదా గుర్తుంచుకోవాలని పిలు పు నిచ్చిన అతిథి, వక్తలు




**చీరాల, ఆగస్టు11,పెన్ పవర్**

నేతాజీ సేవా సమితి సామాజిక సేవలు ప్రశంసనీయమని, ఇన్ కమ్ టాక్స్ అధికారి మురళి అ న్నారు. నేతాజీ సేవా సమితి, పేరాల వారి ఆధ్వర్యంలో, పేరాల చిన్న రథం సెంటర్లోని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద, అల్పాహార పంపి ణీ కార్యక్రమానికి, ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, నేతాజీ సేవా సమితి ప్రతినిధులు, సామాజిక సేవా దృక్పథంతో చేస్తున్న సేవలను అభినందించారు. నేతాజీ స్ఫూ ర్తితో సేవా కార్యక్రమాలు కొన సాగిస్తామని, సమితి ప్రతినిధు లు పేర్కొన్నారు. తొలుత బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్వతంత్రం కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలు భావి తరాలకి తెలి యజేయాలనీ అన్నారు. ప్రతి ఇంటి పై జెండా ఎగురవేయా లని అన్నారు.అనంతరం రిక్షా కార్మికులు, యాచకులు,పారిశుద్ధ్య కార్మికులు వంద మందికి అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు చుండూరి కృష్ణమూర్తి, పవని భాను చంద్రమూర్తి, సభ్యులు అబ్బు రమేష్ రామారావు, మ ణిబాబు, రవి కుమార్, చంద్ర మౌళి, కొత్త వెంకటేశ్వర్లు, మహా నంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థుల అభివృద్దే రేపటి దేశప్రగతి

**చీరాల, ఆగస్టు 11,పెన్ పవర్**

విద్యార్థులు చిన్నవయ సు నుండి, విద్యతో పాటు మా నవతా విలువలను పెంపొందిం చుకోవాలని, విశ్వమానవ సంక్షే మ సంఘం రాష్ట్ర కో- ఆర్డినేటర్ మస్తాన్ రావు అన్నారు. పేరాల గాంధీ నగర్ లో జె.వి.వి., విశ్వ మానవ సంక్షేమ సంఘం, ఇత ర సంఘాల ఆధ్వర్యంలో, పేద విద్యార్థులకు నిర్వహిస్తున్న, ఉచిత ట్యూషన్ సెంటర్ ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఏకలవ్య ట్యూషన్ సెంట ర్ పేరుతో, గిరిజన విద్యార్థుల కు ఉచిత ట్యూషన్ సెంటర్ ని ర్వహించడం అభినందనీయమ న్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండి, విద్యాబుద్ధులతో పాటు మహనీయులు, జాతీయోద్య మ నాయకుల చరిత్ర నుండి, మంచి విలువలను నేర్చుకోవా లని సూచించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ చెప్పిన విధంగా, ఈ దేశ భవిష్యత్ అంతా తరగతి గదుల్లో రూపు దిద్దుకుంటుందన్నట్లుగా, నేటి విద్యార్థులు మంచి విలువలను పెంపొందించుకోవడం ద్వారా, మంచి సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ స్ఫూర్తి తోనే విశ్వ మానవ సంక్షేమ సం ఘం, రాష్ట్ర వ్యాప్తంగా ట్యూష న్ సెంటర్లను నిర్వహిస్తుందన్నా రు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి కుర్రా రామారా వు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుండి ప్రశ్నించే త త్వంతో పాటు, సైంటిఫిక్ టెం పర్ ని పెంచుకోవాలని, మూఢ విశ్వాసాలు విడనాడాలని సూ చించారు. కార్యక్రమంలో సిఐ టియు నాయకులు ఎన్.బాబూ రావు, డి.బి.ఆర్.సి. కో-ఆర్డినే టర్ వి.భగవాన్ దాస్, ట్యూష న్ కో-ఆర్డినేటర్ నూతలపాటి సుజిత, కె.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

